మెగా డిఎస్‌సి-2025కు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్

జిల్లా బిసి సంక్షేమం, సాధికారిత అధికారి ఆర్‌వి.నాగరాణి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

రాష్ట్ర ప్రభుత్వం, బిసి సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా డిఎస్‌సి - 2025 పరీక్షలకు టెట్‌లో అర్హత సాధించిన బిసి, ఇడబ్ల్యుఎస్ (ఇబిసి) అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ కోసం ఈ నెల పదో తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా బిసి సంక్షేమం, సాధికారిత అధికారి ఆర్‌వి.నాగరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు వారి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, టిటిసి, కుల, ఆదాయ నివాస ధ్రువపత్రాలు, ఆధార్ కార్డ్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, టెట్‌లో అర్హత సాధించిన మార్కుల జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను అభ్యర్థులు పోస్ట్ ద్వారా గాని లేదా స్వయంగా జిల్లా బిసి సంక్షేమం, సాధికారిత అధికారికి గడువులోగా సమర్పించాలని తెలిపారు. వివరాలకు 8686180018 సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

'అన్నదాత సుఖీభవ'
కౌలు రైతులకు దక్కేనా..?

'కౌలురైతులకు అన్నదాత సుఖీభవ అందించేందుకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాం. రాష్ట్రంలో 90 శాతం కౌలురైతులు ఉన్నారు. కౌలుకార్డులు (సిసిఆర్‌సి) లేకుండా ఇ-పోర్టల్‌లో నమోదు చేసుకున్నవారికి సాయం అందించే విషయాన్ని పరిశీలిస్తున్నాం' అని శాసన మండలిలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. దీంతో కౌలురైతులకు 'అన్నదాత సుఖీభవ' అందేనా అనే చర్చ పెద్దఎత్తున సాగుతోంది. విధివిధానాలు ప్రకటిస్తే తప్ప ప్రభుత్వం కౌలురైతులకు 'అన్నదాత సుఖీభవ' అందించి న్యాయం చేస్తుందా.. లేక మాటలకే పరిమితం అవుతుందా అనేది తేలనుంది.

- మండలిలో వ్యవసాయ మంత్రి మాటలు ఆచరణలో అమలు చేస్తారా
- సిసిఆర్‌సి కార్డుల్లేకుండా ఇ-పోర్టల్‌లో పేర్లు నమోదన్న మంత్రి
- రెండు జిల్లాల్లో 3 లక్షల మంది కౌలురైతులు
- జిల్లా సాగులో 80 శాతం కౌలురైతుల చేతుల్లోనే
- ప్రభుత్వ సాయం ఏ ఒక్కటీ సాగుదారునికి అందని పరిస్థితి
- కొత్త కౌలుచట్టం సైతం ఇప్పటికీ రూపుదాల్చని దుస్థితి
- విధివిధానాలు ప్రకటిస్తేనే కౌలురైతులకు ఆత్మస్థైర్యం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు మూడు లక్షల మంది కౌలురైతులు ఉన్నారు. 2014-19 కాలంలో టిడిపి పాలనలో అధికారులు తేల్చిన లెక్కలు ఇవి. జిల్లా వ్యవసాయ సాగులో 80 శాతం కౌలురైతులే చేస్తున్నారు. ప్రభుత్వం అందించే సాయం మాత్రం సాగు చేస్తున్న కౌలురైతులకు అందడం లేదు. బ్యాంకుల నుంచి పంట రుణాలుగాని, పంట నష్టపరిహారంగాని, బీమాగాని, ఏ ఒక్కటీ నష్టపోయిన కౌలురైతులకు అందడం లేదు. దీంతో అప్పుల ఊబిలో కూరుకుపోయి కౌలురైతులు ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నాయి. తాము అధికారంలోకి వస్తే నూతన కౌలు చట్టం తెస్తామని, కౌలురైతులకు అన్నివిధాలా న్యాయం చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించింది. అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకూ కౌలురైతులకు ఏ ఒక్కటీ చేయలేదు. కొత్త కౌలుచట్టంపై తొలుత హడావిడి చేసి మౌనం వహించిన పరిస్థితి ఉంది. గత ప్రభుత్వం రైతుభరోసా పథకం కింద కేంద్రం, రాష్ట్రం కలిపి రైతులకు ఏడాదికి రూ.13,500 ఇచ్చేది. ఈ సాయం కౌలు రైతులకు అందలేదు. గత ప్రభుత్వం కౌలురైతులను సామాజిక తరగతులవారీగా విభజించి ప్రభుత్వ సాయం అందకుండా చేసింది. దీంతో కౌలురైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ కారణంగానే గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండు జిల్లాల్లోని అన్ని ఎంఎల్‌ఎ, ఎంపీ స్థానాలను సైతం కూటమి గెలుచుకోగలిగింది. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకూ రూ.20 వేలు ఇస్తామని కూటమి ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టింది. ఇప్పటి వరకూ ఈ పథకం అమలు చేయకపోవడంతో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అన్నదాత సుఖీభవ అమలుపై వ్యవసాయశాఖ మంత్రి మాట్లాడుతూ కౌలురైతులకు ఈ పథకం అమలు చేస్తామని చెప్పారు. కౌలుకార్డులు ఇచ్చేందుకు భూయజమానులు అంగీకరించడం లేదు. దీంతో కౌలురైతులకు ఎక్కువ ప్రభుత్వ సాయం అందడం లేదు. దీంతో సిసిఆర్‌సి కార్డుతో సంబంధం లేకుండా ఇ-పోర్టల్‌లో కౌలురైతు పేర్లు నమోదు చేసి అన్నదాత సుఖీభవ అందిస్తామని మంత్రి తెలిపారు. ఇది కౌలురైతుల్లో ఆశలు రేకెత్తించింది. ప్రభుత్వం చిత్తశుద్ధితో అన్నదాత సుఖీభవ కౌలురైతులకు అందిస్తుందా, కొర్రీలు పెడుతుందా అనేది విధివిధానాలు వచ్చాక తెలియనుంది.

చట్టం తెస్తామని కాలయాపన

కౌలురైతులకు నూతన చట్టం తెస్తామని, గతంలో వైసిపి తెచ్చిన చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని కూటమి ప్రభుత్వం చెప్పింది. దీనిపై అనేక జిల్లాల్లో సమావేశాలు సైతం నిర్వహించింది. తర్వాత చట్టం ఊసే లేకుండాపోయింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూయజమానులకు భూధార్ అందించే ప్రక్రియ చేపట్టారు. భూధార్ ఆధారంగానే ప్రభుత్వ పథకాలు అందిస్తామని చెబుతోంది. కౌలురైతులకు మాత్రం భూధార్ ఇవ్వడం లేదు. కౌలురైతుల పట్ల ప్రభుత్వ వ్యవహారశైలి ఏమాత్రం స్పష్టత కన్పించడం లేదు. దీంతో అన్నదాత సుఖీభవ అమలుపైనా అనేక అనుమానాలు నెలకొన్నాయి. కౌలురైతులకు న్యాయం చేసే ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకుంటుందో.. లేదో వేచిచూడాలి.

ప్రజా సమస్యలపై పోరాటం

సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం

మాట్లాడుతున్న మంతెన సీతారాం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 8వ తేదీ నుండి 15వ తేదీ వరకూ సమస్యలపై అధ్యయనం, 16 నుండి 23 వరకూ ప్రజాచైతన్య యాత్రలు, 24 నుండి 29 వరకూ ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం చెప్పారు. శుక్రవారం స్థానిక ఉద్దరాజు రామం భవనంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మొడియం నాగమణి అధ్యక్షతన సిపిఎం జిల్లాస్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథి మంతెన సీతారాం మాట్లాడుతూ సూపర్ సిక్స్ వాగ్దానాల్లో ముఖ్యమైన ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించాలని, ఉగాది నాటికి యువతకు నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.1,500 అమలును ప్రకటించాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ పథకాలకు నిధుల తగ్గింపు ద్వారా వాటిని కుదించే ప్రయత్నం చేశారని విమర్శించారు. పదిసార్లు కేంద్రం చుట్టూ తిరిగిన చంద్రబాబు ఒక్కసారి కూడా హోదా ప్రస్తావన చేయలేదన్నారు. కేంద్రం నుండి రూ.20 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉండగా, వాటిని తీసుకురావడం లేదని అన్నారు. పోలవరానికి కేంద్రం రూ.12 వేల కోట్లు ఇస్తామని చెబితే రాష్ట్ర బడ్జెట్లో మాత్రం రూ.ఆరు వేల కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారాలు మోపారని, అవసరం లేకపోయినా అదానీకి రూ.కోట్లు కట్టబెట్టేందుకు స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని, వాటిని ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ధైర్యం లేకుండా పోయిందని, చిన్న దేశం శ్రీలంక అదానీతో ఒప్పందాన్ని ధైర్యంగా రద్దు చేసుకుందని గుర్తు చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడుతూ ధరల స్థిరీకరణ నిధికి నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వం రూ.300 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులకు తగిన నిధులివ్వలేదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు రూ.రెండు వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధిపై దృష్టి సారించకపోవడం అన్యాయమన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై దశలవారీ జరుగుతున్న కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. వేసవిలో తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితులు, కొల్లేరు సమస్యలు పరిష్కరించాలని, కాంటూరు లెక్కలు సవరించాలని కోరారు. కౌలు సవరణ చట్టాన్ని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే తీసుకురావాలని, అన్నదాత సుఖీభవ అందరికీ ఇవ్వాలని, ఆప్కాస్ రద్దు ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు టైమ్‌స్కేల్ ప్రకటించాలని కోరారు. మిర్చి, కొబ్బరి ధరలు పెంచాలని, మూడో కాంటూరుకు కుదించి కొల్లేరు ప్రజల జీవనోపాధిని కాపాడాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్, తెల్లం రామకృష్ణ, జి.రాజు, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఇంతింతై..!

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

ఇంతి ఇంతింతై.. మహోన్నతమై.. అనేక రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తోంది. నేటితరానికి ఆదర్శంగా.. ఒక దిక్సూచిగా మారింది. ఓర్పులో.. నేర్పులో.. ఓదార్పులో ఆమెకు ఆమే సాటి. అన్ని రంగాల్లో సత్తా చాటుతూ అగ్రగామిగా నిలుస్తోంది. రాజకీయ నాయకులుగా, ఎంపిడిఒలుగా, వ్యవసాయాధికారిగా, గ్రామ కార్యదర్శిగా ప్రజలకు సేవలందిస్తోంది. పురుషులకు ధీటుగా గుర్తింపు తెచ్చుకున్న నారీమణులు జిల్లాలో ఎందరో ఉన్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖుల స్ఫూర్తిదాయక మాటలు ఒకసారి విందాం.

మహిళలు అన్నిరంగాల్లోనూ ఎదగాలి

గంటా పద్మశ్రీ, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్

మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లోనూ మెరుగైన ప్రగతి సాధించాలి. ఒక మహిళ తన జీవితంలో అనేక పాత్రలు పోషిస్తుంది..కుటుంబ భాగోగులను చూసుకుంటూ, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ఉన్నత స్థాయికి మహిళలు ఎదుగుతున్నారు. ప్రతి మహిళా ఇదేవిధంగా ముందుకు సాగాలి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించి మహిళా ఉద్యోగులకు ఎటువంటి సమస్యలున్నా వాటిని పరిష్కరిస్తాం. ఎన్నో సవాళ్లు ఎదురైనా రాజకీయాల్లోనూ మహిళలు రాణిస్తున్నారు. ప్రజాప్రతినిధులుగా తమకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఇది మరింత పెరగాల్సి ఉంది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు..

కె.వెట్రిసెల్వి, జిల్లా కలెక్టర్, ఏలూరు

మహిళల సాధికారత, సమానత్వం హక్కుల గురించి ప్రతిఒక్కరూ మన కర్తవ్యాన్ని గుర్తుచేసుకునే రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సరైన భాగస్వామ్యం అనేది తప్పనిసరి. మహిళల హక్కులతోపాటు సమానత్వం, సాధికారత సాధనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకునే ముఖ్యోద్దేశం. సమాజంలో ఒక మహిళను బలపరిస్తే ఆమె ఒక కుటుంబాన్ని బలపరుస్తుంది. ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అబివృద్ధి చెందుతుంది. మహిళా సాధికారత ఒక రోజులో సాధించకపోయినా ప్రతిరోజూ మనం ఒక ముందడుగు వేస్తే కచ్చితంగా లక్ష్యాన్ని చేరుకోగలం. అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

కష్టాలకు కుంగిపోకుండా ధైర్యంగా ముందుకు సాగాలి..

చదలవాడ నాగరాణి, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్, భీమవరం

జీవితం అన్నాక కష్టాలు ఉంటాయి. అయితే కష్టాలకు భయపడకూడదు. ముఖ్యంగా కుంగిపోకూడదు. కష్టానికి ఎదురొడ్డి ధైర్యంగా నిలబడాలి. క్రమశిక్షణ అనేది ఉంటే సక్సెస్ దానంతట అదే వస్తుంది. ధైర్యం కూడా తోడుంటుంది. ఇవి రెండూ ఉంటే జీవితంలో నిలబడగలం. తల్లిదండ్రులు కూడా పిల్లలను సమానంగా పెంచాలి. వ్యత్యాసం చూపించకూడదు. ఇలా చేయడం వల్ల ఇబ్బందులు అనేవి వస్తాయి. ముఖ్యంగా మహిళలకు ఇవి రెట్టింపుగా ఉంటాయి. పిల్లలను చూసే విధానం బట్టి వారి జీవితాలకు తొలి అడుగు పడుతుంది. ఆడ, మగ అనే భేదం లేకుండా సమాజంలో సమానంగా పిల్లలను పెంచితే వారి భవిష్యత్తు బంగారు బాటవుతుంది. మహిళాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు చేపట్టింది. వీటిని ప్రతి మహిళా అందిపుచ్చుకోవాలి. ఆర్థిక పరిపుష్టి సాధించి సాధికారిత దిశగా అడుగులు వేయాలి. ఎవరి కాళ్ల మీద వాళ్లు నిలబడే స్థాయికి ప్రతి మహిళా ఎదగాలి. ముఖ్యంగా కష్టాలకు కుంగిపోకుండా ధైర్యంగా ముందుకు సాగాలి.

మహిళలతోనే అభివృద్ధి సాధ్యం..

నూజివీడు మున్సిపల్ ఛైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ

ఏ రంగంలోనైనా మహిళలతోనే అభివృద్ధి సాధ్యమని నూజివీడు మున్సిపల్ ఛైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణిదుర్గ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ నేటి సమాజంలో అవకాశాలను అందిపుచ్చుకుని లక్ష్యాలను వేగవంతంగా చేరుకునేందుకు మహిళలు చేస్తున్న కృషి, సాహసోపేతమైన చర్యలు అభినందనీయమన్నారు. నేటి ఆధునిక సమాజంలో పురుషులతోపాటు పోటీగా మహిళలు తమ శక్తి సామర్థ్యాలు ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. తల్లిగా, సోదరిగా, భార్యగా, కుమార్తెగా అనేక రూపాల్లో పురుషునికి రక్షణ కవచంగా నిలిచిన మహిళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళ లేకుంటే సమాజ నిర్మాణం ఆగిపోతుందన్నారు. మహిళలపై వేధింపులు, అరాచకాలు ఆపేందుకు పాలకులు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. కరాటే, బాక్సింగ్ వంటి వాటిలో శిక్షణ పొంది స్వీయరక్షణ పొందాలి.

మహిళలు ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ఉండాలి..

కె.అనురాధ, జిల్లా పంచాయతీ అధికారి, ఏలూరు

మహిళలు ఏమీ చేయలేమంటూ పరిమితులు విధించుకుంటూ, కుచించుకుపోకుండా ప్రతిఒక్క మహిళా ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. చదువు అందుకు దీపంలా ఉపయోగపడుతుంది. తల్లిదండ్రులుసైతం ఆడ, మగ అనే తేడా లేకుండా పెంచాలి. మానాన్న నన్ను అలానే పెంచారు. నన్ను కలెక్టర్‌గా చూడాలని ఆయనే ఆశపడేవారు. ఇంటర్‌లో ఉండగా ఆయన చనిపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. కుటుంబ బాధ్యతల కోసం పీజీ చదువుతూ గ్రూప్-2 అధికారిగా ఎంపికయ్యాను. ఇఒపిఆర్‌డిగా బాధ్యతలు చేపట్టి ప్రస్తుతం జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుంటా. అర్ధరాత్రులు వరకూ పని చేయాల్సి ఉంటుంది. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏదైనా సాధించగలరు. మహిళల్లో ఆత్మ స్థైర్యం పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా దినోత్సవం రోజు అన్ని పంచాయతీల్లోనూ మహిళలతో సభలు ఏర్పాటు చేస్తున్నాం.

మహిళలు స్వతంత్రంగా, ఆర్థికంగా ఎదగాలి



శ్రీలక్ష్మి, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్, ఏలూరు

మహిళలు స్వతంత్రంగా, ధైర్యంగా ఉండాలి. ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించాలి. తల్లిదండ్రులు సైతం ఆడ, మగ తేడా లేకుండా పిల్లలను పెంచాలి. అబ్బాయిలతో సమానంగా ప్రొఫెషనల్ కోర్సుల్లోనూ ఆడ పిల్లలను చేర్పించాలి. నేను ఎంఎస్‌సి అగ్రికల్చర్ చదివాను. ఉద్యోగ జీవితంలో అనేక దశలను దాటుకుంటూ ప్రస్తుతం పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నాను. ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లు ఉంటాయి. ఆత్మస్థైర్యంతో ఎదుర్కొంటూ ముందుకు సాగాలి. ప్రభుత్వాలు ఉమెన్ ఎంపవర్‌మెంట్‌ను పెంచితే మహిళల భాగస్వామ్యం మరింత పెరుగుతుంది.

సాధికారత దిశగా అడుగులు వేయాలి..

బి.అరుణశ్రీ, జిల్లా పంచాయతీ అధికారి, భీమవరం

సమాజంలో గౌరవ మర్యాదలతోపాటు సామాజికంగా, ఆర్థికంగా మహిళలు అభివృద్ధి సాధించడానికి విద్య ఎంతో కీలకం. ప్రతి మహిళా చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. చిన్ననాటి నుంచి మంచిగా చదువుకోవాలి. తల్లిదండ్రులు కూడా ఇంట్లో అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలను చూడాలి. వారితో సమానంగా పెంచాలి. మా ఇంట్లో మా అన్నయ్యలతో సమానంగా నన్ను కూడా చదివించారు. మా అన్నయ్యలు ఇతర దేశాల్లో మంచి పొజిషన్‌లో ఉన్నారు. నేను కూడా ఒక జిల్లా అధికారిగా ఉన్నాను. అంటే అది మా తల్లిదండ్రులు ఆడ, మగ అనే బేధం లేకుండా చూడటం, చదివించడమే కారణం. కాలానికి అనుగుణంగా మారుతున్న సమాజంలో మహిళల్లో కూడా మార్పు రావాల్సి ఉంది. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. మహిళల్లో ఎంతో శక్తి సామర్థ్యాలు ఉన్నాయి. అవకాశాలు అందిపుచ్చుకుని ముందుకు సాగినప్పుడే సాధికారిత దిశగా అడుగులు పడతాయి.

సమాజం పట్ల అవగాహన ఉండాలి ..

బి.సుజాతరాణి, ఐసిడిఎస్ పీడీ, భీమవరం

సమాజంలో మంచి, చెడు రెండూ ఉంటాయి. ఏది తీసుకుంటే అది మన దగ్గర ఉంటుంది. ముఖ్యంగా మహిళలకు సమాజం పట్ల పూర్తి అవగాహన ఉండాలి. ప్రతిరోజూ జరిగే విషయాలు గమనించాలి. ఎవరి కాళ్లపై వాళ్లు నిలబడే స్థాయికి ఎదగాలి. కష్టాలు అందరికీ ఉంటాయి. వాటిని దిగమింగుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. సాటి మహిళల పట్ల మహిళలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అవకాశాలు అంది పుచ్చుకోవాలి. కష్టాలు, కన్నీళ్లు దరిచేరినప్పుడు వెనకడుగు వేయకుండా సాటి మహిళలు సాధించిన అభివృద్ధి, సక్సెస్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందడుగు వేయాలి.

ప్రతి మహిళా తన కాళ్లపై తాను నిల్చోవాలి

కతిబ్ కౌసర్ బానో, తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ

మహిళలు అన్ని రంగాల్లో పురుషులతోపాటు సమానంగా ఎదిగితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. అన్ని రంగాల్లో స్వేచ్ఛ, సమానత్వం పొందాలంటే మహిళలకు చదువు అవసరం. ప్రస్తుతం విద్యావంతులైన మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా దూసుకుపోతున్నారు. ఇంటిలో పిల్లలను విద్యావంతులుగా చేయాలంటే తాము ముందుగా చదువుకునే ఉండాలి. దీనికి ఆర్థిక స్వాతంత్ర్యం తోడైతే మహిళా సాధికారత పూర్తిస్థాయిలో సాధ్యమవుతుంది. ప్రస్తుత రోజుల్లో ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు వివాహమయ్యాక చదువు ఆపేస్తున్నారు. అలాకాకుండా వివాహమయ్యాక విద్యాభ్యాసం కొనసాగించి ఇటు ఉద్యోగం, అటు కుటుంబం నడపడం అలవాటు చేసుకోవాలి. అయితే గ్రామీణ మహిళలు ఇంకా విద్యావంతులు కావాల్సిన అవసరం ఉంది. మహిళలందరూ బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరాలి. మహిళలు ఆర్థికంగా స్థిరపడటానికి ప్రభుత్వం కల్పిస్తున్న డ్వాక్రా, మెప్మా వంటి స్వయం సహకార సంఘాల సహకారాలను సద్వినియోగం చేసుకుని, ప్రతి మహిళా తన కాళ్లపై తాను నిలబడాలి. ఇల్లాలి చదువే ఇంటికి వెలుగు.

బాలికలతోపాటు బాలురకూ జాగ్రత్తలు చెప్పాలి

డాక్టర్ మానస, ట్రైయినీ డిఎస్‌పి, మొగల్తూరు

కుటుంబాల్లో బాలికలతోపాటు బాలురకు కూడా జాగ్రత్తలు చెప్పడం ద్వారా మహిళలపై అఘాయిత్యాల నియంత్రణ సాధ్యం సాధారణంగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎవరైనా అమ్మాయిలకే జాగ్రత్తలు చెబుతూ ఉంటారు. అబ్బాయిలకు కూడా ఎలా మసలాలో జాగ్రత్తలు చెప్పాలి. బాలికలు సమాజంలో ఉన్నత స్థానం సాధించాలంటే విద్యే కీలకం. ప్రతి కుటుంబంలో బాలికలను తప్పకుండా చదివించాలి. మహిళలపై హింస, దాడులు, అఘాయిత్యాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తోంది. దీనిలో భాగంగానే పాఠశాలలు, వసతి గృహాలను సందర్శిస్తున్నాం. మహిళల రక్షణకు రూపొందించిన చట్టాలపై వారికి అవగాహన కల్పిస్తున్నాం. అన్యాయం జరిగినా, దాడులు, లైంగిక వేధింపుల పాల్పడినా నిర్భయంగా ఫిర్యాదు చేయాలి. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం టోల్‌ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. పోలీస్ హెల్ప్‌లైన్ 112, ఉమెన్ హెల్ప్‌లైన్ 181, ఛైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నెంబర్లకు సమాచారం అందిస్తే సత్వరం సహాయ సహకారాలు అందుతాయి.

మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరు..

డాక్టర్ జి.శ్రీవేద, నరసాపురం డిఎస్‌పి

మహిళ తలుచుకుంటే ఏదైనా సాధించగలదు. దానికి కావాల్సింది ప్రోత్సాహం. నేను ఈ స్థాయికి చేరానంటే నా తల్లిదండ్రులు, నా భర్త కారణం. డాక్టర్‌గా ఉన్న నన్ను నా భర్త నా టాలెంట్ గుర్తించి నన్ను ప్రోత్సహించి ఈ స్థాయికి చేర్చారు. మేము ముగ్గురు ఆడ పిల్లలం. నాన్న స్ఫూర్తితో ఈ స్థాయికి చేరాను. ఆడపిల్లలు అని ఎప్పుడూ తక్కువగా చూడలేదు. మేము ముగ్గురం తండ్రికి తగ్గ కుమార్తెలుగా మా తల్లిదండ్రులకు పేరు తెచ్చాం. ప్రతిఒక్కరూ తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు. ఏ రంగంలో రాణించాలన్నా చదువు ముఖ్యం. ఒక ఇల్లాలు చదువుకుంటే ఆ కుటుంబం అంతా చదువుకున్నట్లే. మహిళలు అన్యాయం జరిగితే ధైర్యంగా ఫిర్యాదు చేయండి. భయపడాల్సిన అవసరం లేదు. మహిళల రక్షణకు ఎన్నో చట్టాలు ఉన్నాయి.

మహిళలకు సబ్సిడీ రుణాలు పెంచాలి

డాక్టర్ పిల్లి శోభారాణి, ప్రిన్సిపల్, డిఎన్‌ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పాలకొల్లు

ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారు. బాగా చదువుకున్న మహిళలు ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నారు. అయినా ఇంకా అవకాశాలు రాని వారు ఎక్కువ శాతం ఉన్నారు. వారికి విద, ఉపాధి రంగాల్లో రాయితీలు ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహించాలి. మహిళలు అందరికీ స్కాలర్‌షిప్‌లు అందడం లేదు. ఎక్కువ మందికి అందేలా చర్యలు తీసుకుంటే ఇంకా మహిళలు విద్యావంతులై ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

మహిళల్లో క్రమశిక్షణ ఉండాలి

డాక్టర్ రాజరాజేశ్వరి, ప్రిన్సిపల్, ఎఎస్‌ఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాలకొల్లు

మహిళలు విద్యావంతులై సంపాదిస్తున్నా ఆర్థిక స్వాతంత్ర్యం ఉండటం లేదు. ఎస్‌సి, ఎస్‌టిలతోపాటు ప్రభుత్వం మిగిలిన మహిళలకు రాయితీలు పెంచాలి. క్రమశిక్షణ ఉన్న మహిళలు ముందుకు దూసుకుపోతున్నారు. మహిళా సాధికారత సాధించడానికి అందరూ కృషి చేయాలి. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు మహిళా సాధికారత సాధించేందుకు కృషి చేయాలి.

మహిళల అభ్యున్నతికి అందరూ సహకరించాలి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

మహిళల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025 వారోత్సవాల్లో భాగంగా ఏలూరులో నిర్వహించిన 2కె మారథాన్‌ను ఆమె శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియం నుంచి పాత బస్టాండ్ వరకు 2కె మారథాన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వెట్రిసెల్వి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారం రోజులుగా నగరంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే 2కె రన్‌ను నిర్వహిస్తున్నామన్నారు. అందరికీ సమానత్వం, హక్కులు, మహిళా సాధికారతపై చైతన్యపర్చడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఎస్‌పి శ్రావణ్‌కుమార్, వివిధ శాఖల్లో పని చేస్తున్న మహిళా అధికారులు, ఉద్యోగులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

2కె మారథాన్‌లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తదితరులు

ఏలూరు అర్బన్ : సర్ సిఆర్‌.రెడ్డి కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విజయాన్ని సాధించిన మహిళల ప్రతిభను కొనియాడుతూ, మహిళా సాధికారత గురించి చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి హాజరై మహిళల సమాన హక్కులు, సామాజిక ప్రభావం, మహిళా సాధికారత గురించి తెలియజేసి మహిళలు తమ లక్ష్యాలను సాధించేందుకు ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి మాట్లాడారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రాంబాబు, మహిళా విభాగం సమన్వయకర్త డాక్టర్ పి.ఆర్.కామ్యశ్రీ మాట్లాడారు. వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

ద్వారకాతిరుమల : స్థానిక యుబిఎస్ భవనంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఎపిఎం అరవింద, ద్వారకాతిరుమల గ్రామ సర్పంచి బందారు సావిత్రి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మేరీ, ద్వారకాతిరుమల సచివాలయం-2 జిఎంఎస్‌కె లక్ష్మీసుజన మాట్లాడారు. అనంతరం మండలంలోని అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు నిర్వహించిన పలు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందించారు.

నూజివీడు టౌన్ : గొల్లపల్లి శ్రీ అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.రాధికారాణి, మహిళా ఉపాధ్యాయులు జల్లు లక్ష్మి, మల్లేశ్వరి, కృష్ణవేణి, కోటేశ్వరమ్మ, సౌజన్య, మనోహరం, విజయలక్ష్మి, రాధికారాణి, లక్ష్మీ ప్రసన్నలను పలువురు సన్మానించారు.

కుక్కునూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐసిడిఎస్ కుక్కునూరు ప్రాజెక్ట్ పరిధిలో నల్లగుంట గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఒ లక్ష్మీకుమారి హాజరై మాట్లాడారు.

పోలవరం : అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా శనివారం గుంజవరంలో జరిగే మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ తాళ్ల చిన్ని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సభలో స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సి.విజయ, రైతు కూలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ భాషా, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు పాల్గొంటారని తెలిపారు.

కొయ్యలగూడెం : కొయ్యలగూడెం బాలికల హైస్కూల్లో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి మాట్లాడుతూ మహిళా దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

ఆగిరిపల్లి : ఆగిరిపల్లి గ్రామ సచివాలయంలో అంగన్వాడీ కార్యకర్తలను శాలువాలతో సత్కరించి, పూలబొకేలను అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యనిర్వాహక కార్యదర్శి బొలినేని ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎ.దుర్గ, వెంకటేశ్వరమ్మ, జ్యోతి, భవాని, లావణ్య, ఎంఎస్‌కె.క్రీస్తురాణి, జూనియర్ అసిస్టెంట్ ఎస్.ఇందిరా పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

నేటి నుంచి జిల్లాలో పి-4 సర్వే : కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో ఈ నెల 8 నుంచి చేపట్టే పి-4 సర్వేను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో పి-4 సర్వే, ఎంఎస్ఎంఇ సర్వే, వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వేపై ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, మండల సచివాలయ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి-4 సర్వే నిర్వహణపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రయివేట్ పీపుల్ పార్టనర్‌షిప్ (పి-4) సర్వేకు కార్యాచరణ రూపొందించిందన్నారు. జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే నిర్వహించి ఈ నెల 16వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. అనంతరం ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే అందించిన శిక్షణ వివరాలను ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని గ్రామ, వార్డు, సచివాలయ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం కుటుంబాలు అందుకుంటున్న పథకాలపై సర్వే ఎలాంటి ప్రభావమూ చూపదన్నారు. సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా కుటుంబ అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. ఆయా కుటుంబాలకు ఏమైనా అపోహలుంటే వాటిని తొలగించి సర్వేను ఈ నెల 16వ తేదీ నాటికి విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎంఎస్ఎంఇ సర్వేను రానున్న 24 గంటల్లో ముగించాలన్నారు. వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు సంబంధించిన వివరాలను వెంటనే సేకరించాలని ఆదేశించారు. సచివాలయాల పరిధిలో నిర్దేశించిన పలు అంశాల్లో ఉత్తమ ప్రగతి కనబర్చిన ఎంపిడిఒలను ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి ప్రత్యేకంగా అభినందించారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి

ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్

ప్రజాశక్తి - ఏలూరుస్పోర్ట్స్

పోలీసు సిబ్బందికి ఎదురయ్యే ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటానని, సిబ్బంది సమస్యలు తెలపడంలో ఎటువంటి అధైర్యానికి గురి కావొద్దని ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ తెలిపారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసు సంక్షేమ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి పాల్గొని సిబ్బంది ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఎఆర్ సిబ్బంది, హోంగార్డ్స్, సివిల్ సిబ్బంది వారి వారి సమస్యలను తనకు తెలియజేశారన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

మినుములు, పెసలు మద్దతు ధరకు కొనుగోలు

జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి

ఏలూరు : జిల్లాలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో అపరాలు, మినుములు, పెసలు కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. స్థానిక జెసి ఛాంబర్‌లో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ సిఎంఎపిపిలో రైతుల నమోదును నూరుశాతం పూర్తి చేయాలన్నారు. గుర్తించిన కొనుగోలు కేంద్రాల్లో భద్రత, తూకాలు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. పెసలు క్వింటాకు రూ.8,682, మినుములు క్వింటాకు రూ.7400 లకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. జిల్లాలోని పెదపాడు, ఏలూరు, దెందులూరు, ముదినేపల్లి, మండవల్లి, కైకలూరు, కలిదిండి మండలాల్లో ఇ-పంట నమోదు చేసుకున్న రైతుల నుండి మినుములు, పెసలు మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో నేటి నుంచి సిఎంఎపిపి ద్వారా రైతుల పేర్లు నమోదు చేయించుకోవాలని ఆమె సూచించారు. తేమ 12 శాతం లోపు ఉండాలని, రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు.

ల్యాబ్ టెక్నీషియన్లకు శిక్షణ

ఏలూరు సిటీ:ల్యాబ్ టెక్నీషియన్స్ అందరూ మంచి నైపుణ్యాలతో రక్త పరీక్షలు నిర్వహిస్తే కచ్చితమైన వ్యాధి నిర్ధారణ జరుగుతుందని, తద్వారా సరైన చికిత్స అందించవచ్చని ఏలూరు డిఎంహెచ్ఒ ఆర్.మాలిని సూచించారు. స్థానిక ఏలూరులోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ల్యాబ్ టెక్నీషియన్లకు శుక్రవారం ట్రైనింగ్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాలిని మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్లకు శుక్రవారం, శనివారం ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్స్ అందరూ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం స్టేట్ రిజర్వుడు ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణి మాట్లాడుతూ పలు అంశాల గురించి వివరించారు.

వైష్ణవికి సిఆర్‌డిఎ కమిషనర్ అభినందన

ముదినేపల్లి:అమరావతి రాజధాని బ్రాండ్ అంబాసిడర్‌గా రెండోసారి నియమితులైన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వైష్ణవిని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తూ సిఆర్‌డిఎ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిఆర్‌డిఎ కమి షనర్ కన్నబాబును వైష్ణవి తన తండ్రి డాక్టర్ మనోజ్‌తో మర్యాదపూర్వ కంగా కలిశారు. చిన్న వయసులోనే అంబాసిడర్‌గా నియమితులైన వైష్ణవిని కన్నబాబు అభినందించారు. యువతకు వైష్ణవి స్ఫూర్తిమంతంగా నిలుస్తుందని, పలు దఫాలుగా వైష్ణవి అమరావతి నిర్మాణానికి భూరివిరాళం అందించి తన సేవానిరతిని చాటుకుందని సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు ప్రత్యేకంగా అభినందించారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

మండవల్లి : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యమని ప్రధానోపాధ్యాయుడు సిరిగిరి పిచ్చోడు స్పష్టం చేశారు. అయ్యవారి రుద్రవరంలో ఐదేళ్లు నిండిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల ల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పాఠ్య పుస్తకాలను, ఏక రూప దుస్తులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి కల్పించిన సౌకర్యాలపై అవగాహన పెంచుకొని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

నేరాలు - ఘోరాలు

బైక్ ఢీకొని మహిళ మృతి

కొయ్యలగూడెం :రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. ఈ ఘటన మండల కేంద్రమైన కొయ్యలగూడెంలో చోటు చేసుకుంది. ఎస్ఐ వి.చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. కొయ్యలగూడెం గ్రామానికి చెందిన గున్నేపల్లి నాగమణి శుక్రవారం ఆమె ఇంటి సమీపంలో పోలవరం రోడ్డును దాటుతుండగా కన్నాపురం వైపు నుంచి వేగంగా వస్తున్న బైక్ ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన నాగమణిని ఆమె కుటుంబసభ్యులు రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేర్వేరు ప్రాంతాల్లో చోరీలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

పెదవేగి మండలంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో రెండు గృహాల్లో దొంగతనాలు చోటు చేసుకున్నాయి. పెదవేగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తాళ్ల గోకవరం గ్రామానికి చెందిన యలమర్తి దుర్గారావు తన భార్యాపిల్లలతో కలిసి కొన్ని రోజుల క్రితం తీర్థయాత్రలకు వెళ్లాడు. తిరిగి శుక్రవారం ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా ఏడున్నర కాసుల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, రూ.రెండు లక్షల నగదుతో పాటు కొన్ని విలువైన డాక్యుమెంట్లు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

విజయరాయి గ్రామానికి చెందిన గంగిరెడ్ల సాయిబాబా భార్య పిల్లలతో కలిసి వ్యక్తిగత పనుల నిమిత్తం వేరొక ప్రాంతానికి వెళ్లి తిరిగి శుక్రవారం ఇంటికి చేరుకున్నాడు. ఇంటికి వచ్చి చూసేసరికి బీరువాతాళాలు పగలగొట్టి ఉన్నాయి. అందులో ఉన్న మూడు కాసుల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ దుకాణంలో తనిఖీలు

ఏలూరు అర్బన్ :విజిలెన్స్, పౌర సరఫరాలు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పట్టణంలోని ఎంఆర్‌సి కాలనీలో ఉన్న పౌర సరఫరాల దుకాణంలో శుక్రవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో షాపులో బియ్యం, పంచదార, కంది పప్పు వంటి సరుకుల్లో వ్యత్యాసాలు గుర్తించి సదరు డీలర్‌పై, ఆమె భర్తపై కేసు నమోదు చేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

విఆర్‌ఒ అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి - మండవల్లి

గ్రామ రెవెన్యూ అధికారి చేపల చెరువు గట్టుపై అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన పులపర్రులో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... డి వి. వెంకటేశ్వరరావు పులపర్రు విఆర్‌ఒగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు కాగా ఇద్దరికీ వివాహాలు అయ్యాయి. పెద్ద కుమార్తె శిరీష సంగారెడ్డిలో ఎఇఒగా విధులు నిర్వహిస్తుండగా, చిన్న కుమార్తె అనూష గుడివాడలో ఎఇఒగా విధులు నిర్వహిస్తుంది. గుడివాడలో చిన్నకుమార్తెతో కలిసి నివాసం ఉంటున్న వెంకటేశ్వరరావు పులపర్రు విఆర్‌ఒగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో రీ సర్వేలో భాగంగా రైతుల పేర్లను నమోదు చేసే నిమిత్తం గురువారం పులపర్రు గ్రామం వెళ్లాడు. సాయంత్రం సుమారు నాలుగు గంటల నుంచి ఆయన ఆచూకీ కానరాలేదు. దీంతో కుమార్తె రెవెన్యూ కార్యాలయానికి సమాచారం అందించింది. సహచార విఆర్‌ఒలకు కూడా వెంకటేశ్వరరావు ఆచూకీ కానరాకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు రెవెన్యూ సిబ్బంది ముమ్మరంగా గాలించినప్పటికీ విఆర్‌ఒ ఆచూకీ తెలియరాలేదు. శుక్రవారం ఉదయం పది గంటల సమయంలో కొల్లూరు లీలాప్రసాద్ చెరువుగట్టున గుర్తుతెలీని మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న రెవెన్యూ సిబ్బంది, పోలీసులు ఆ మృతదేహం విఆర్‌ఒ డివి.వెంకటేశ్వరరావుదిగా గుర్తించారు. ఈ మేరకు కుమార్తె ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని కైకలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. మృతికి గల కారణాలపై ఆచూకీ తీస్తున్నట్లు ఎస్ఐ రామచంద్ర తెలిపారు. చెరువు గట్టున మృతి చెంది ఉన్న తండ్రిని చూసిన కుమార్తెలు బోరున విలపించారు.



వెంకటేశ్వరరావు (ఫైల్‌ఫోటో)

పది పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - టి.నరసాపురం

పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఇఒ టి.రామ్మూర్తి తెలిపారు. స్థానిక విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ నుంచి 31 వరకు నిర్వహించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు మండలంలోని టి.నరసాపురం, బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, అప్పలరాజుగూడెం బాలుర గురుకుల పాఠశాలల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో మొత్తం 470 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్, బల్లలు, తాగునీరు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

నాక్ పరిశీలనలో చింతలపూడి డిగ్రీ కళాశాలకు బి గ్రేడ్

జోన్-2 రీజనల్ జయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శోభారాణి అభినందన

ప్రజాశక్తి - చింతలపూడి

నాక్ పరిశీలనలో చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బి గ్రేడ్ వచ్చినందుకు ప్రిన్సిపల్ పి.శ్రీనివాస రావును, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని జోన్-2 రీజనల్ జయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శోభారాణి అభినందించారు. స్థానిక ప్రభుత్వ కళాశాలను ఆమె శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కళాశాలలో మౌలిక సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్‌ను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. పలు సూచనలు చేశారు. నాక్ బృందం సందర్శన సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ రాసిన ఖమ్మం జిల్లా ఆదివాసీ విజ్ఞానం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కళాశాల సెంట్రల్ లైబ్రరీలో సోల్ సాఫ్ట్‌వేర్‌ను లాంచ్ చేశారు. కళాశాల లైబ్రేరియన్ ఎం.సుందర్ సోల్ సాఫ్ట్‌వేర్ స్టూడెంట్స్ స్టాఫ్‌కు ఎలా ఉపయోగపడుతుందో వివరించారు.

డిగ్రీ కళాశాలలో ఆర్‌జెడి శోభారాణి

18 ఏళ్లు నిండినవారందరికీ పరిహారం చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

కుక్కునూరు :18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరికీ పునరావాస పరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం కుక్కునూరు మండల కమిటీ సమావేశం యర్నం సాయికిరణ్ అధ్యక్షతన దాచారంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మండలం మొత్తం ముంపులో మునిగిపోతుంటే ఎనిమిది గ్రామాలను మాత్రం మొదటి కాంటూరులో తీసుకుని పరిహారం ఇవ్వడం నిర్వాసితులను మోసం చేయడమేనన్నారు. కాంటూరుతో సంబంధం లేకుండా మండలం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకుని పరిహారం చెల్లించాలన్నారు. మండలంలో బోనగిరి, అల్లిగూడెం, ఇబ్రహీంపేట, గణపవరం, బంజరగూడెం, రాయిగూడెం, వెంకటాపురం, వేలేరు తదితర గ్రామాల్లో సుమారుగా 500 వరకు జామయిల్ మొక్కలు పెంచి విక్రయించడం కోసం నర్సరీలను నిర్వహిస్తున్నారని, ఈ నర్సరీలకు అనుమతులు లేకుండా విద్యుత్ వినియోగిస్తున్నారన్నారు. అక్కడ భూములు కూడా గిరిజనులవే అయినా గిరిజనేతరులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు, మండల కమిటీ సభ్యులు షేక్ వలిపాషా, పులదాసు రమేష్, పట్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఆశ్రం రజతోత్సవ వేడుకలు

ఏలూరు సిటీ :అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రజతోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం నుంచి ఆదివారం వరకు ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ లైవ్ సర్జికల్, కెడేరిక్ హాండ్స్ ఆన్ వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు ఆశ్రం హాస్పిటల్స్ సిఇఒ డాక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ వర్క్‌షాపు ఎఒఐ ఎపి, ఎఒఐ గోదావరి ఆధ్వర్యంలో ఇఎన్‌టి విభాగం వారి ద్వారా నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, కర్ణాటక, తమిళనాడు వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 80 నుంచి వంద మంది డాక్టర్లు ఈ వర్క్‌షాపునకు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా మాజీ ప్రొఫెసర్, హెచ్‌ఒడి ఇఎన్‌టి ఆఫ్ ఆశ్రం డాక్టర్ సిహెచ్.ఫకీర్ దాసు పాల్గొన్నారు. సర్జికల్ నిపుణులచే రానున్న వర్ధమాన ఇఎన్‌టి సర్జన్లకు మార్గనిర్దేశం చేయడానికి, జ్ఞానాన్ని అందించడానికి ఆంధ్రప్రదేశ్ నుంచి చాలామంది ప్రముఖ ఇఎన్‌టి సర్జన్లు ఈ వర్క్‌షాపునకు హాజరవుతున్నారని ఇఎన్‌టి డిపార్ట్‌మెంట్ హెచ్‌ఒడి డాక్టర్ డి.మెహంతి తెలిపారు. చీఫ్ ఆపరేటింగ్ గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ కె.మేఘనాథ్, డాక్టర్ దీపక్ హల్దీపూర్, డాక్టర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

11 అంకెల విశిష్ట సంఖ్య పొందితే పలు రాయితీలు

జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ భాషా

నూజివీడు టౌన్ :11 అంకెలు గల విశిష్ట సంఖ్యను రైతులు పొందితే ప్రభుత్వ నుంచి వివిధ రాయితీలు వర్తిస్తాయని జిల్లా వ్యవసాయాధికారి షేక్‌హబీబ్‌భాషా చెప్పారు. మండలంలోని తుక్కులూరు, జంగంగూడెం గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఫార్మర్ రిజిస్టరీ, ఇ-క్రాప్ నమోదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వివిధ రకాలైన రాయితీలు కావాలంటే 11 అంకెలు గల విశిష్ట సంఖ్యను పొందాలని సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా అపరాలు సాగు చేసే రైతాంగానికి నీటి పైపులు, తైవాన్ స్ప్రేయర్లు, వరి కోత యంత్రాలను పొందేందుకు మొదటి విడతగా రాయితీ మార్గదర్శకాలను సూచించారు.

10న చలో విజయవాడ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - ముసునూరు

అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలంటూ ఈ నెల పదో తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ముసునూరు గ్రామంలో మండలంలోని 16 గ్రామాల అంగన్వాడీలతో శుక్రవారం ప్రత్యక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అంగన్వాడీల ఊసే లేదన్నారు. సమస్యలను పరిష్కరించుకోవాలంటే అంగన్వాడీలందరూ చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి అవార్డుకు కిషోర్

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ నుంచి అందించే రాష్ట్ర ఇన్‌స్పైర్ అవార్డుకు కొయ్యలగూడెం గ్రామానికి చెందిన సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి విద్యార్థి గంట వెంకట సత్య నరసింహ కిషోర్ ఎంపికైనట్లు పాఠశాల అధినేత ఐ.రాజ్‌కుమార్, ప్రిన్సిపల్ ఆనంద్ కుమార్ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి ఈ అవార్డుకు ఎంపిక కావడం ఎంతో ఆనందదాయకమని ప్రిన్సిపల్ అన్నారు.

డ్రోన్, యుఎవి టెక్నాలజీపై వర్క్‌షాప్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

ఆర్‌జియుకెటి నూజివీడులో టెక్‌జైట్-25 ఈవెంట్‌లో భాగంగా డ్రోన్, యుఎవి టెక్నాలజీపై రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాపు శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఇగ్నైటెడ్ మైండ్స్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ పేనుబడి చరణ్ గెస్ట్ స్పీకర్‌గా హాజరయ్యారు. పలు అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 925/2023

Between:
Guttula Veera Venkata Satyanarayana Raju, S/o. Krishnam Raju, Hindu, R/o. Dowlaiswaram, Rajamahendravaram Rural. ***...Plaintiff***

AND

Kukkala Tirumala Venkata Srinivas, S/o. Ramarao, Hindu, School Assistant, Z.P. High School, Kagupadu, Unguturu Mandal, Eluru District. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 12-3-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

టి.ఎస్.ఆర్.మూర్తి (అంజిబాబు)
రాజమండ్రి అడ్వకేట్
07-3-2025 రాజమండ్రి

CHANGE OF NAME

I, **MAJJI SATISH KUMAR** S/o. Majji Anjaneyulu, D.No. 3-4-11, Jampavari Street, Near Gantalamma Gudi Narsapur, Narsapur Mandal, W.G.Dt, A.P. I have changed my name from **MAJJI SATISH** (Old name) to **MAJJI SATISH KUMAR** (New name) hence forth I am being called **MAJJI SATISH KUMAR** S/o. Majji Anjaneyulu for all purposes.

ప్రకటన

నా క్లైయింట్ అయిన నజీమ బేగం, భర్త: అక్బర్ ఖాన్, నివాసము: పెన్షన్‌లైన్, ఏలూరు నాకు ఇచ్చినటువంటి సమాచారము ప్రకారము సదరు నా క్లైయింటు నజీమ బేగం గారు ఏలూరు జిల్లా, ఏలూరు సబుడి, ఏలూరు మున్సిపల్ కార్పోరేషన్, తంగళ్ళమూడి ఏరియాలోని టి.యస్.నెం. 405 రు దాఖలా డోరు నెం. 16బి-1-11 రు దాఖలా చ.గ.44-7-0ములు స్థలము ఇందులోని రేకుల షెడ్డు ఇల్లు సహా ఆస్తిని కనిగొళ్ళ లక్ష్మణరావు గారి భార్య కనిగొళ్ళ రాధాకుమారి గారి నుండి క్రయం పొందుటకు నిర్ణయించుకున్నారు. సదరు ఆస్తిపై ఎవ్వరికైనా ఎటువంటి బకాయిలు వున్ననూ, ఎటువంటి తగాయిదాలు వున్ననూ ఈ రోజు నుండి 07 రోజులు లోగా నా క్లైయింటు అడ్రస్సుకు గాని, నా అడ్రస్సుకు గాని నోటీసు పూర్వకంగా తెలియపరచవలెను. సదరు గడువు కాలపరిమితి 07 రోజులు ముగిసిన తదుపరి ఎవ్వరైననూ ఎటువంటి చర్యలు జరిగించిననూ అవి నా క్లైయింటును బైండ్ చేయజాలవు.

పితాని దుర్గా ప్రసాద్
అడ్వకేటు, ఏలూరు
సెల్: 94401 11031

నోటీసు
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
ఐ.ఎ.నెం.882/2024 ఇన్ ఓ.యస్.నెం.46/2020

బిట్వీన్:
కురివెళ్ళ లక్ష్మీ కోటేశ్వర రావు వగైరాలు
.....పిటీషనర్లు/వాదులు
మరియు
కురివెళ్ళ వెంకట కోట నగేష్ కుమార్
...... రెస్పాండెంటు/ప్రతివాది

టు,
కురివెళ్ళ వెంకట కోట నగేష్ కుమార్, తండ్రి.కృష్ణా రావు, కేరాఫ్: లక్ష్మీ మెడికల్స్, వీరవాసవం (గ్రామం & మండలం) పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటీషనులో రెస్పాండెంటు అయిన మీకు శ్రీకోర్టువారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టువారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా నోటీసు తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది.12-04-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ,మీ అడ్వకేటు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే దావా మీపరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)
వాయిదాతేది:12-04-2025

కె.వి.ఆర్.హెచ్.ప్రసాద్,
పిటీషనర్లు/వాదుల తరఫు న్యాయవాది,
రవీంద్ర నగర్, గుంటూరు

గ్రామపంచాయతీ కార్యాలయము, కనసానపల్లి

టెండరు ప్రకటన

తేది.07-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, కనసానపల్లి గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 13-03-2025వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు కనసానపల్లి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం గం. 3.30 ని॥లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పని పేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	మోటర్ ఆపరేటర్	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	ఎలక్ట్రీషియన్	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	స్వీపర్	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- **బంగారు అంజలి**
గ్రామపంచాయితీ కార్యదర్శి, కనసానపల్లి, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **అమ్మిశెట్టి రమణ**
సర్పంచ్, కనసానపల్లి గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, ఈదులగూడెం

టెండరు ప్రకటన

తేది.07-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, ఈదులగూడెం గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 12-03-2025వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు ఈదులగూడెం పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం గం. 3.30 ని॥లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పని పేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	మోటర్ ఆపరేటర్	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	ఎలక్ట్రీషియన్	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	స్వీపర్	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- **బంగారు అంజలి**
గ్రామపంచాయితీ కార్యదర్శి, ఈదులగూడెం, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **చిట్నేని విజయ**
సర్పంచ్, ఈదులగూడెం గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయితీ కోరుకొల్లు

టెండర్ ప్రకటన

ఆర్.సి.నెం.Nill/2025 తేదీ: 03-03-2025

ఏలూరు జిల్లా, కలిదిండి మండలం **కోరుకొల్లు గ్రామ పంచాయితీ** యందు 2025-2026 సం॥నకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహణకు గాను సీల్డ్ టెండర్లు **ది.10-03-2025 మధ్యాహ్నం 02-00 గంటలకు** గ్రామ పంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు సా॥03-30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. మిగిలిన విషయములు ఈ కార్యాలయం పనివేళల యందు కోరి పొందవచ్చును.

వ. నెం	సేవల వివరము	పని వార్ల సంఖ్య	కాల పరిమితి	ధరావత్తు
1	స్వీపర్	10	1-04-2025 నుండి 31-03-2026 వరకు 2025-26 సం॥నకు	రూ.1000/-లు లేదా సాల్వెన్సీ
2	ట్రాక్టర్ డ్రైవర్లు	1	"	"
3	మంచినీటి సరఫరా నిర్వహణ	2	"	"
4	వీధిలైట్ల నిర్వహణ ఎలక్ట్రీషియన్	1	"	"
5	వీధిలైట్ల నిర్వహణ సహాయకుడు	1	"	"

కార్యదర్శి వారి నోట్ : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును మరియు పంచాయితీ నిల్వలను బట్టి పేమెంట్ జరుపబడును.

సం/- శ్రీమతి బట్టు లీలా కనకదర్గ
సర్పంచ్, గ్రామపంచాయితీ కోరుకొల్లు
కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.

సం/- ఎ.రాఘవేంద్రరావు
పంచాయితీ కార్యదర్శి
కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయం, ఆగిరిపల్లి

టెండరు ప్రకటన

ఆర్.సి. నెం.44/JA 2024 తేది.07-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, ఆగిరిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఈ క్రింది షెడ్యూలు దాఖలు రోజువారి పనుల నిమిత్తం అనుభవము గల ఏజెన్సీలు కాంట్రాక్టర్లు నుండి ది. 18-03-2025వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్టీల్ టెండర్లు ఆహ్వానించడమైనది. దాఖలైన టెండర్లను అదేరోజు మధ్యాహ్నం గం॥ 12.30 ని.లకు అప్పటి వరకు దాఖలు కాబడిన టెండర్లను, టెండర్ దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే లేక వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరవబడును. ఇతర వివరములు కార్యాలయము పని వేళల యందు తెలుసుకొనవచ్చును.దాఖలైన టెండర్లు ఆమోదించుట లేదా తిరస్కరించుట లేదా రద్దు పరచుటకు గ్రామపంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. ధరావతు చెల్లించని టెండర్లు పరిశీలించబడవు.

వ.నెం.	పని వివరములు	పనిచేయవలసిన కాలము	ధరావతు
1.	పారిశుధ్య పనులు చేయుట 15 మంది వ్యక్తులు	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ. 5000/-లేదా హామీ పత్రము
2.	పైప్ లైన్ ఫిట్టర్ కమ్ మోటర్ ఆపరేటర్ 3 వ్యక్తులు	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ. 5000/-లేదా హామీ పత్రము
3.	వీధి విద్యుద్దీపాలు రిపేరులు 2 వ్యక్తులు	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ. 2000/-లేదా హామీ పత్రము

గమనిక: 1) టెండరు దారులు టెండర్ షెడ్యూలను ది. 17-03-2025 సోమవారం సాయంత్రం 4-00 గం. లోపు నిర్ణీత రుసుము చెల్లించి గ్రామ పంచాయితీ కార్యాలయము నందు పొందవలెను. 2. అనుభవమును బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును. 3) నెలవారి చెలిపులు గ్రామ పంచాయితీ సాధారణ నిధులు లభ్యతలను అనుసరించి చెల్లించబడును. 4) ప్రభుత్వ నిబంధనలను అనుసరించి వ్యక్తి ఒక్కింటికి నెలను రూ. 10,000/- లు మించకుండా రోజువారీ దామాషా లెక్కన టెండరు దాఖలు చేయవలెను. 5) త్రాగు నీటి సరఫరా పనులకు టెండరు దాఖలు చేయు వారు ITI సర్టిఫికెట్ పొంది నెల వారి రెండు సార్లు OHSR క్లీనింగ్ మరియు పైపు లైన్లకు ఏర్పడే లీకులకు గుంతలు త్రవ్వు పనిని నిర్వహించు షరతున టెండర్లు స్వీకరించబడును

సం/- **శ్రీమతి చవటపల్లి లక్ష్మి,** సర్పంచ్, గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి, ఆగిరిపల్లి మండలం

సం/- **బి.ప్రసాద్,** పంచాయితీ కార్యదర్శి గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి, ఆగిరిపల్లి మండలం